

**శ్రీ వాసవీ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల**

2లో


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఫిబ్రవరి : 01 శనివారం సంపుటి : 29 సంచిక : 29


# రథసప్తమి ఉత్సవం విజయవంతం చేయాలి





**- ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి**

అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 31):

ఈనెల 4న జరిగే రథ సప్తమి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి తెలిపారు. రథసప్తమి రోజు ఉదయం 5 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపల్ శాఖ శానిటరీ వర్కర్స్ తో నాలుగు మాడ వీధులలో ఆవులు, గేదెలు,శునకాలు తిరగకుండా చర్యలు తీసుకొనే విధంగా సంబంధిత సిబ్బందిని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు.ఎప్పటికప్పుడు నాలుగు మాడవీధులలో భోజనాలు నిర్వహించే ప్రదేశాలలో గ్లాసులు, ప్లేట్స్ , రోడ్ల మీద లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పోలీసు బందోబస్తు గతంలో కంటే మెరుగ్గా పనిచేయాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుండి లక్ష ఇరవై వేల మంది ప్రజలు హాజరవుతారని వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ వారికి సూచించారు. హెల్త్ డిపార్ట్మెంట్ కు సంబంధించి అమ్మవారి శాల ,నాయుడు బజార్,రథం బజార్ లలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రతి సెంటర్లో డాక్టర్, సిబ్బంది ఉండాలని ఎమర్జెన్సీగా ఏదైనా ఇబ్బంది వస్తే 108 ,104 వాహనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. విద్యుత్ శాఖ వారు ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రోడ్డుపై వైర్లు కనపడకుండా పాదచార్లకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ తో పాటు ఫైర్ డిపార్ట్మెంట్ ఫైర్ ఇంజన్ తో తమ తమ సిబ్బందితో అప్రమత్తంగా ఉండాలని కోరారు.మార్కాపురం పట్టణంలో రథసప్తమి 2లో

# ఫీజు పోరును విజయవంతం చేయండి


**- మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి**



అగ్ని న్యూస్, గిద్దలూరు (జనవరి 31):

ఫిబ్రవరి 5 తేదీన ఒంగోలులో నిర్వహించే ఫీజు పోరుకు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయాలని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త కెపి నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. విద్యార్థులకు అండగా వైస్సార్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఫిబ్రవరి 5వ తేదీ బుధవారం ఒంగోలులో నిర్వహిస్తున్న ఫీజు పోరుకు గిద్దలూరు నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాలుగు త్రైమాసికాలుగా బకాయి పెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన క్రింద ఇవ్వాల్సిన 3,900 కోట్లు తక్షణమే విడుదల చెయ్యాలన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు కూటమి ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులకు వారి సర్టిఫికెట్లు 2లో

# 55 వ అంశం ఆమోదించండి..!






**- టీడీపీ కౌన్సిలర్ ల సూచన**

**- సమావేశం నుంచి వెళ్లిపోయిన చైర్మన్**

అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 31): మార్కాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీడీపీ కౌన్సిల్ లు మాట్లాడుతూ అజెండాలో ఉన్న 55 వ అంశం ఆమోదించమని చైర్మన్ ను పట్టు పట్టారు. దీంతో చైర్మన్ 2లో

## శ్రీ వాసవీ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,కంభం (జనవరి 31): శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఆత్మార్పణ దినోత్సవ ఉత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుండడంతో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కంభం మండలంలోని ఆర్యవైశ్య సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు. ఉదయం 5 గం. నుంచి సుప్రభాత సేవతో ఉత్సవాలు ప్రారంభ మయ్యాయి. మహిళలు లక్ష లలితా సహస్ర నామ స్తోత్ర పారాయణం నిర్వహించారు.

## రథసప్తమి ఉత్సవం విజయవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి

రోజు భోజనాలు ఏర్పాటు చేసేదాతలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మున్సిపల్ శాఖ వారు మంచినీళ్లు సరఫరా చేయాలని సూచించారు. సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చేటువంటి భక్తులు ఏదైనా ఇబ్బంది కలిగితే ఈ డిపార్ట్మెంటు ఆ డిపార్ట్మెంట్ అని తేడా లేకుండా అందరు కూడ కలిసికట్టుగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొనియాడారు. రథ సప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా జరగాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వ అధికారులు, పోలీస్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది ఇతర శాఖల సిబ్బంది ఐకమత్యంగా పనిచేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఈ వో గొలమారు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు, మార్కాపురం తహసిల్దార్ చిరంజీవి , ఫైర్ ఎస్సై రామకృష్ణ, పట్టణ, రూరల్ ఎస్సైలు సైదుబాబు, అంకమ్మరావు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ డి ఇ నాగేశ్వరరావు, ఏడి సియా నాయక్, వివిధ శాఖల అధికారులు, రథసప్తమి ఉత్సవ కమిటీ అధ్యక్షులు యక్కలి కాశీ విశ్వనాథం, గౌరవ సలహాదారులు వక్కలగడ్డ మల్లికార్జున, ఆలంపల్లి శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులతో ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## ఫీజు పోరును విజయవంతం చేయండి

మొదటి పేజీ తరువాయి

ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో జరగబోతున్న ఫీజు పోరులో భాగంగా ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి ఇవ్వనున్నట్టు నాగార్జున రెడ్డి తెలిపారు.

## 55 వ అంశం ఆమోదించండి..!

మొదటి పేజీ తరువాయి

చిర్మంచర్ల సమావేశం నుండి అర్ధాంతరంగా బయటికి వెళ్లిపోయారు. అజెండా 55 వ అంశం లో కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు సమస్య ప్రస్తావించారు. దీంతో వైసిపి కౌన్సిలర్ లు ఆ అంశాన్ని వ్యతిరేకించారు. కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు అజెండా ను చైర్మన్ ఆమోదించాలని, టిడిపి కౌన్సిలర్లు పట్టు పట్టడంతో సమావేశం నుండి చైర్మన్ బయటకు పోతున్న సమయంలో కమిషనర్ నారాయణరావు ఆపడానికి ప్రయత్నించారు. కౌన్సిల్ సమావేశంలో 55వ అంశాన్ని చదివి, కౌన్సిలర్ల అభిప్రాయం తెలుసుకోకుండా చైర్మన్ వెళ్లడం ఏంటని టిడిపి కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశం నుంచి చైర్మన్ వెళ్లిపోవడంతో చేసేదేమీ లేక అర్ధాంతరంగా కౌన్సిల్ సమావేశం ముగిసింది.

## 5 వ బ్లాక్ లో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం



అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి31): మున్సిపాలిటీ లోని ఐదవ బ్లాక్ నందు వీధి వీధిలో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి తో పాటు మున్సిపల్ కమిషనర్ నారాయణలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ నాయకులు మౌలాలి, మొద్దు వెంకటరెడ్డి,చక్కిలం నారాయణ, బీజేపీ నాయకులు కృష్ణారావు,పట్టణ బిజెపి అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు,అధికారులు పాల్గొన్నారు.

## పట్టణం లో త్రాగునీటి సమస్య లేకుండా చేస్తా

### - ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 31):

త్వరలో పట్టణం లో త్రాగునీటి సమస్య లేకుండా చేస్తామని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలోని 5 వ వార్డ్ లో మన ఊరు –మన ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ 5వ వార్డులో త్రాగునీటి పైప్ లీకేజ్ ల సమస్య అధికంగా ఉందని గత ప్రభుత్వంలో పైపులైను వేసిన కాంట్రాక్టర్లు దీన్ని అసంపూర్ణంగా పూర్తి చేశారని , సిమెంట్ రోడ్ల కింద పైప్ లైన్లు ఉన్నాయని తద్వారా పైప్ లైన్ల లీకేజీ లసమస్య ఉత్పన్నం అవుతుందని త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తామని అన్నారు. పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ ప్రాంతంలో వెనుకబడిన ఎస్సీలు, ఓసీలు అధికంగా నివసిస్తున్నారని త్వరలోనే కాంట్రాక్టర్ల ను పిలిచి మాట్లాడి మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున, గుంటక సుబ్బారెడ్డి,పట్టణ అధ్యక్షులు మౌలాలి, మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, మాలపాటి వెంకటరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, పెరుమాళ్ల కాశీ రావు, గుంటక శ్రీనివాస్ రెడ్డి, కాసిం, మద్రి కొండలు, గఫార్, మటన్ కాసిం, పిన్నిక మల్లికార్జున, కౌన్సిలర్లు కసెట్టి నగేష్, వక్కలగడ్డ రమ్య స్వాతి సురేష్, తడికమల్ల బాల సుబ్బారావు, చలవాది వెంకటేశ్వర్లు, వార్డులో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వాసవి అమ్మవారి కి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 31: పట్టణం లోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం లో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, సుబ్బారావు, రామడుగు రమేష్ లు,ఎమ్మెల్యే ను పూర్ణకుంభం తో స్వాగతించారు.రాష్ట్ర ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం ను అధికారికంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టీడీపీ నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున, ఆలంపల్లి శ్రీనివాసులు,యల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు .

## నేడు శివాపురంలో ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ



- పాల్గొననున్న టిడిపి ఇంచార్జ్ గూడూరి
- జయప్రదం చేయండి.. మెట్టు శ్రీనివాసుల రెడ్డి

అగ్ని న్యూస్,పెద్దారవీడు (జనవరి 31): మండలం లోని దేవరాజు గట్టు పంచాయతీ శివాపురం గ్రామంలో సర్పంచ్ మెట్టు లక్ష్మీదేవి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8.30 గంటలకు జరిగే పెన్షన్ల పంపిణీ కార్యమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని పింఛన్ల పంపిణి చేయనున్నారని మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి తెలిపారు.పెద్దారవీడు మండలంలోని తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ పదవుల్లో ఉన్న నాయకుల అందరూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు .




## 7 వరకే స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు

- అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలి
- ఎంపీడీవో జాన్ సుందరం

అగ్ని న్యూస్,పెద్దారవీడు (జనవరి 31): మండలం లోని బి సి, కాపు వర్గాల కోసం రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాలు అమలు ప్రక్రియను ప్రారంభించిందని వాటిని సద్వినియోగం పరుచు కోవాలని ఎంపీడీవో జాన్ సుందరం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్దిదారుల ఎంపిక కోసం జనవరి 30 నుంచి ఫిబ్రవరి 7 వరకు దరఖాస్తులను ఆయా గ్రామ సచివాలయాలలో ఆన్ లైన్ లో చేసుకోవాలని తదుపరి మండల స్థాయిలో బ్యాంకుల సహకారముతో అర్హత పరిశీలన ఫీల్డ్ వెరిఫికేషన్ అనంతరం ఎంపికైన లబ్దిదారులకు మార్చి 10 నుంచి 20 వరకు రుణ మేళాల ద్వారా యూనిట్ల ను ప్రారంభించు చున్నారు. ఆసక్తి గల వారు అభ్యర్థులు ఆన్ లైన్ బెనిఫిషియర్ మేనేజ్మెంట్ మానిటరింగ్ సిస్టమ్ పోర్టల్ ఏ పి ఓ బి యం యం ఎస్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. జాన్ సుందరం తెలిపారు.

## పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



- సర్పంచ్ ఇండ్ల రామకృష్ణారెడ్డి

అగ్ని న్యూస్,పెద్దారవీడు (జనవరి 31):మండలం లోని గుండంచర్ల గ్రామంలో సర్పంచ్ ఇండ్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరంలో మండల పశు వైద్య అధికారి డాక్టర్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణ, పాల ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించ డానికి ప్రభుత్వం ఉచితంగా గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాల ద్వారా పశు వైద్య చికిత్సలు, నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్స, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన వంటి సేవలు అందిస్తారనిహా తెలిపారు. సర్పంచ్ ఇండ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పశువులకు ప్రభుత్వం ద్వారా నిర్వహించే క్యాంపులు పాల్గొని, వాక్సినేషన్ ,పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ప్రకాశం జిల్లా ఉత్తమ పశు వైద్యులు అవార్డు పెద్దారవీడు మండల పశు వైద్యులు బాలు నాయక్ కి రావటం మనందరికీ గర్వకారణం అని, గ్రామ నాయకులు సర్పంచ్ ఇండ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. అనంతరం డాక్టర్ బాలునాయక్ ని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు క్రిష్ణ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి పశు వైద్య సహాయకులు ప్రసాద్,షేక్ ఇస్మాయిల్, కిరణ్, అల్లా బాకష్ అమీర్ బాషా,యం. వీరాంజనేయులుహా నాయక్, తులసిరామ్ నాయక్, రాజా రావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ



అగ్ని న్యూస్, గిద్దలూరు (జనవరి 31): రాచర్ల మండలం లోని అనుముల వీడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం బాలరాజు అధ్యక్షతన ఎంపిడివో సూరె వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా పదవతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాచర్ల ఎంపిడివో మాట్లాడుతూ చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం అలాగే ఇతర సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఇష్టపడి చదవి పదవతరగతి అత్యధిక మార్కులు సాధించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అని అన్నారు. ఈ సందర్భంగా చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం బాలరాజు, రాచర్ల ఎంపిడివో సూరె వెంకటరామిరెడ్డి లు ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో యం ఆర్ సేవా సంస్థ అధ్యక్షుడు మణికంఠ గౌడ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచితనానికి మారుపేరు ఊట్ల



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 31): మంచితనానికి మారుపేరు ఊట్ల వెంకటనారాయణ అని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ప్రముఖ వైద్యులు డాక్టర్ మన్నే రవీంద్ర ఆయన సేవలను కొనియాడారు. మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా బాధ్యులుగా ఉన్న వెంకటనారాయణ గురువారం రాత్రి ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండలంలోని పలువురు ప్రజలు నాయకులు ఆయన నివాస గృహానికి చేరుకుని నివాళులర్పించారు. శుక్రవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆ అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీంద్ర మాట్లాడుతూ చెరగని చిరునవ్వుతో కార్యాలయానికి హాజరైన ప్రతి ఒక్కరి సమస్యలను తన సొంత సమస్యలు వలె పరిష్కారం చేస్తూ ప్రజల అభిమానాన్ని కోరుకున్న ఏకైక వ్యక్తి నారాయణ అన్నారు. ఆయన లేని లోటు భవిష్యత్తులో ఎంపీడీవో కార్యాలయంలో కనపడుతుందని ఆయన అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి అందజేశారు. కార్యక్రమంలో నాయకులతోపాటు స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## వచ్చే బడ్జెట్లో వెలిగొండ ప్రాజెక్టు కు 2 వేల కోట్లు కేటాయించి నిర్వాసితులను ఆదుకోవాలి




అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి31):నిరంతరం కరువు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి జీవనాధారమైన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి వచ్చే బడ్జెట్లో రూ 2,000 కోట్ల లను కేటాయించాలని, అలాగే ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని అఖిల పక్ష కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనుల కోసం వచ్చే శాసనసభ బడ్జెట్లో రూ 2,000 కోట్లు కేటాయించాలని కోరుతూ సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, ఎంపీజే , ఏఐటీయూసీ, సీఐటీయూ, తదితర పార్టీలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్లో కమిటీ కో ఆర్డినేటర్ డి కే ఎం రఫీ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందె నాసరయ్య మాట్లాడుతూ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాలలో పూర్తిగా వెనుకబడిన పశ్చిమ ప్రకాశం గత ఏడు దశాబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యానికి నిరాధరణకు గురవుతూనే ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్యం లేని పశ్చిమ ప్రకాశానికి కృష్ణా జలాలే శరణ్యమని సిపిఐ పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన ఫలితంగానే నాడు పాలకవర్గం వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం శంకుస్థాపన జరిగి 28 సంవత్సరాలు దాటినప్పటికీ నేటికీ పూర్తి కాకపోవడం దారుణమని ఆయన అన్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మాత్రమే వెలిగొండ ప్రాజెక్టును ఉపయోగించుకోవడం మినహా చిత్తశుద్ధి లేదని ఆయన టిడిపి,వైసిపి పార్టీల వైఖరిని తీవ్రంగా మర్శించారు. ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేయాలనే చిత్తశుద్ధి ఆయా పార్టీలకు ఏమాత్రం లేదని, ఉంటే ఈపాటికి ఆయా ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఎప్పుడో పూర్తి అయిపోయి ఉండేదని అన్నారు. పశ్చిమ ప్రకాశంలో వర్ష పరిస్థితుల కారణంగా వేసిన పంటలు పండక, పంట కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక రైతులు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే 4 లక్షల 32 వేల ఎకరాలకు సాగునీరు, 16 లక్షల మంది ప్రజలకు డ్రింకింగ్ వాటర్ అందుబాటులోకి వస్తుందని నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి అన్నారు. సిపిఎం కార్యదర్శి డి. సోమయ్య మాట్లాడుతూ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు నేటికీ ఆర్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్యని అన్నారు. సొరంగ మార్గం వున్న కొత్తురు గ్రామం నుండి కలనూతల గ్రామం వరకు వున్న ఫిడర్ కెనాల్ లో పిచ్చి చెట్లు పెరిగాయని, కావున వీటినే వెంటనే తొలగించడంతో పాటు కెనాల్ మరమ్మత్తులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మొదటి సొరంగం నిర్మాణ పనులు పూర్తయ్యాయని దీంతో పాటుగా రెండో సొరంగం నిర్మాణంలో వేసిన ఐదు రంధ్రాలను పూడ్చివేసి మొదటి సొరంగం ద్వారా నీరు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముంపు గ్రామాలలో 2019 అక్టోబర్ కు 18 సంవత్సరాలు నిండిన వారిని మాత్రమే అర్ అర్ ప్యాకేజీకి అర్హులుగా ప్రభుత్వం నిర్ణయించిందని, అయితే నేటికీ ప్యాకేజీ అందలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కావున అర్హుల జాబితా 2019 అక్టోబర్ కు కాకుండా 2025 జనవరి నాటికి 18 సంవత్సరాలు వయసు దాటిన వారిని గుర్తించి వారందరికీ ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని సిపిఎం కార్యదర్శి డి. సోమయ్య డిమాండ్ చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సయ్యద్ జావిద్ అన్వర్ మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం వామపక్ష పార్టీలు చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతును అందజేయడమే కాకుండా, ఉద్యమాలలో పాల్గొంటామని ఆయన అన్నారు. ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణం కోసం పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు కొనసాగించాలని ఆయన అన్నారు. పాలకుల చిత్తశుద్ధి లోపం వల్లనే వెలిగొండ ప్రాజెక్టు మూడు దశాబ్దాలుగా నిర్మాణంలో నలిగిపోతూనే ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శిఎస్కె కాసిం, సిపిఐ కార్యదర్శి చిత్తారీ పెద్దన్న,ఏపి రైతు సంఘం నాయకులు కొండయ్య, కోటేశ్వర రావు కాశయ్య, సిపిఎం నాయకుడు. తిరుపతి రెడ్డి,జి. రాజశేఖర్ రెడ్డి,నాగరాజు,నన్నేసా తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# బాలల హక్కులపై అవగాహన అవసరం




అగ్ని న్యూస్,గిద్దలూరు (జనవరి 31): గిద్దలూరు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలోని సాయి (దీప్తి) ఒకేషనల్, రాజు పారామెడికల్ ఇనిస్టిట్యూట్ నందు శుక్రవారం వీధి బాలల దినోత్సవం, చట్టాలపై అవగాహన సదస్సు జరిగినది .ఈ కార్యక్రమంలో గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఏ. ఓంకార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి మనిషి తన కుటుంబ క్షేమం కోసం ఎంతో కష్టపడాలని, సమాజంలోని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు మనిషి మనుగడకే హాని చేస్తాయని ,అవి సేవించిన వారు తమ శరీరంపై పట్టు కోల్పోవడమే కాకుండా విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయి ఏమి చేస్తున్నారో తెలియని పరిస్థితుల్లో ఉండిపోతున్నారని,కాబట్టి ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాల వల్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. 14 సం. లోపు పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకోవాలని,పనుల్లో నియమించుకోవడం చట్టరీత్యా నేరమని, రాజ్యాంగం ప్రకారం మనకు సంక్రమించిన హక్కులను జాగ్రత్తగా వినియోగించు కోవాలన్నారు.ప్రతి ఒక్కరు మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని, మగ పిల్లలు ఆడపిల్లలు ఇద్దరు సమానమే అని ఇద్దరికీ సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు .వీధి బాలలను గుర్తిస్తే తప్పనిసరిగా సంబంధిత పోలీసు వారికి అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ కె.రాజు,ఉపాధ్యాయులు,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు ,విద్యార్థులు పాల్గొన్నారు. మాదకద్రవ్యాల వినియోగంపై జరిగిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు న్యాయమూర్తి బహుమతులు అందజేశారు. గిద్దలూరు సబ్ జైల్ ను న్యాయమూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విచారణలో ఉన్న ఖైదీలకు దోమల నుండి రక్షణ కల్పించాలని జైలు సిబ్బందికి తెలియజేశారు. వండుతున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. విచారణ లోఉన్న ఖైదీల పై ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి చట్ట ప్రకారం అన్ని సౌకర్యాలు కలగజేయాలనితెలియజేశారు. సబ్ జైల్లో ఉన్న వస్తువుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ ఇంచార్జి సూపరెండేంట్ పి. రవీంద్రనాథ్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి.మధుసూధనరావు, విచారణ ఖైదీలు పాల్గొన్నారు.

# ఆపద వేళ ఆపన్న హస్తం ముస్లిం యూత్ సొసైటీ




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 31): మండలం లోని గడ్డమీద పల్లె గ్రామానికి చెందిన మందుల వీర సంధ్య అనే యువతి రక్తహీనత కారణంగా అనారోగ్య సమస్యతో ఎర్రగొండపాలెం పట్టణ రవీంద్ర &ఉదయ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బి పాజిటివ్ బ్లడ్ అవసరం అయింది. ఈ సందర్భంగా వారి బంధువులు ముస్లిం యూత్ సొసైటీ వారిని సంప్రదించగా సొసైటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ వెంటనే స్పందించి ఆవుల అఖిల్ రెడ్డి అనే యువకుడి చేత బి పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేయించి ప్రాణదానం చేశారు.రక్తదానం చేసిన ఆవుల అఖిల్ రెడ్డిని డాక్టర్ మన్నే రవీంద్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మన్నే రవీంద్ర, డాక్టర్ షేక్ ఇస్మాయిల్, ఆవుల సత్యనారాయణ రెడ్డి, మందుల తిరుపతి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## ఓం సాయి వికాస్ విద్యానికేతన్ లో ఫ్రూట్స్ డె



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 31):

పట్టణం లోని శివాజీ నగర్ లో ఉన్న ఓం సాయి వికాస్ విద్యానికేతన్ లో శనివారం ఫ్రూట్స్ మరియు విజిటబుల్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పానుగంటి శ్రీనివాస్, విద్యార్థులకు ఫలాలు, కూరగాయల గురించి, వాటిని తినడం వల్ల వచ్చే ప్రయోజనాలను వివరించారు. ఎల్కేజీ నుంచి 2 వ తరగతి చదివే విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## జన్ మన్ పథకం ద్వారా చెంచులకు పక్కా గృహాలు



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 31): మండలం లోని జమ్మనపల్లి గ్రామములో పీఎం - జన్ మన్ పథకం క్రింద 06 పక్కా గృహాలు చెంచులకు (యస్టి) మంజూరు అయినట్లు హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.శ్రీనివాస ప్రసాద్ తెలిపారు.మార్కాపురం డి ఈ ఈ (ఎ. పవన్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన బేస్మెంట్ నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరగా పక్కా గృహాలు నిర్మించి వారికి అందించాలని సూచించారు.పీడీ వెంట యర్రగొండపాలెం డి ఈ ఈ (సురేష్ బాబు) ,మార్కాపురం రూరల్ హౌసింగ్ ఏ ఈ (పి. నిర్మల్ బాబు), ఇంజనీరింగ్ అసిస్టంట్ (పరమేష్) , లోకల్ టీడీపీ లీడర్స్ (వెన్నా సుబ్బ రెడ్డీ,శివ రెడ్డీ) తదితరులు పాల్గొన్నారు.



# ఏబీవీపీ రాష్ట్ర కమిటీలో ప్రకాశం జిల్లా నుంచి ముగ్గురికి చోటు





అగ్ని న్యూస్, ఒంగోలు (జనవరి 31):

అఖిల భారతీయ విద్యార్థిపరిషత్ (ఏబీవీపీ) విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు నగరంలో ఈ నెల 24, 25, 26 తేదీలలో జరిగిన 43వ రాష్ట్ర మహా సభలలో భాగంగా ప్రకాశం జిల్లా చెందిన సుదర్శన్ రెడ్డి, గురునాథ్, అయ్యప్ప ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పై నమ్మకం ఉంచి బాధ్యత ఇచ్చిన రాష్ట్రశాఖకి, జిల్లా శాఖకి కృతజ్ఞతలు తెలుపుకుంటు న్నామన్నారు. అలాగే రాష్ట్రంలో నెలకొన్న విద్యా రంగ సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తామన్నారు.










తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ
V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
ఎర్ర చందనం వ్యవసాయ భూములు
60 ఎకరాల విస్తీర్ణంలో
కేవలం 746/- కే గజం
సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..
మీ పిల్లల భవిష్యత్తు కు
బంగారు బాటలు వేయండి
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ